# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, సెప్టెంబరు 2012

# ప్రథమ అధ్యక్షత్వ సందేశము, సెప్టెంబరు 2012

## హృదయపూర్వకముగా సువార్తను పంచుట

అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత

ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు

సువార్తను పంచుకోవాలని కోరికగల సిద్ధపడిన ఆయన సేవకుల మార్గములో దేవుడు సిద్ధపడిన జనులను ఉంచును. అది మీ స్వంత జీవితములో జరిగింది. అది ఎంత తరచుగా జరుగుతుందనేది మీ మనస్సు మరియు మీ హృదయము యొక్క సిద్ధపాటుపై అధారపడి యుండును.

సువార్తను అంగీకరించుటకు సిద్ధపడిన వారిని ఎవరినైనా కలుసుకోవాలని ప్రతీరోజు ప్రార్థన చేసే ఒక స్నేహితుడు నాకున్నాడు. అతడు తనతో మోర్మన్ యొక్క గ్రంథ ప్రతిని తీసుకొనివెళ్తాడు. ఒక స్వల్ప పర్యటనకు ముందు రాత్రి, తనతో ఒక ప్రతిని తీసుకొనివెళ్లకుండా బదులుగా ఒక తరలింపు కార్డు తీసుకెళ్లాలని అతడు నిర్ణయించాడు. కాని అతడు వెళ్లటానికి సిద్ధపడినప్పుడు, అతనికి ఒక ఆత్మీయ భావన కలిగింది: "ఒక మోర్మన్ యొక్క గ్రంథమును నీతో తీసుకొనివెళ్లుము." అతడు తన బ్యాగులో ఒకటి పెట్టుకున్నాడు.

ఆ ప్రయాణములో తనకు పరిచయము గల ఒక స్త్రీ అతని ప్రక్కన కూర్చోన్నప్పుడు, "అది ఈమెనా?" అని అతడు ఆశ్చర్యపడ్డాడు. తిరుగు ప్రయాణములో ఆమె అతనితో ప్రయాణించింది. "నేను సువార్త విషయాన్ని ఎలా మొదలు పెట్టాలి?" అని అతడు ఆలోచించాడు.

బదులుగా, అతనితో ఆమె ఇలా అన్నది, "మీరు మీ సంఘమునకు దశమభాగము చెల్లిస్తారు, అవునా?" అతడు అవునని చెప్పాడు. తన సంఘమునకు తాను కూడ దశమభాగము చెల్లించాల్సి యున్నది కాని చెల్లించుట లేదని ఆమె అన్నది. తరువాత ఆమె అడిగింది, "మోర్మన్ యొక్క గ్రంథము గురించి మీరు నాకేమి చెప్పగలరు?"

ఆ గ్రంథము లేఖనమని, యేసుక్రీస్తు యొక్క మరియొక సాక్ష్యమని, ప్రవక్త జోసెఫ్ స్మిత్ చేత అనువదించబడిందని అతడు వివరించాడు. ఆమె ఆసక్తికలిగియున్నట్లు కనిపించింది, అందుచేత అతడు తన బ్యాగులో చేతినుంచి, "ఈ గ్రంథమును నాతో తేవాలని నేను ప్రభావితం చేయబడ్డాను. అది మీకోసమేనని నేననుకుంటున్నాను," అని అన్నాడు.

ఆమె దానిని చదవసాగింది. వారు విడిపోయినప్పుడు, ఆమె ఇలా అన్నది, "మీరు, నేను దీని గురించి ఎక్కువగా మాట్లాడుకుందాం."

నా స్నేహితునికి తెలియనది---కాని దేవునికి తెలిసింది---ఏమిటంటే ఆమె ఒక సంఘము కోసం వెదకుచున్నది. ఆమె నా స్నేహితుడిని గమనించిందని, అతని సంఘము అతడిని ఎందుకు అంత సంతోషంగా చేసిందని ఆశ్చర్యపడిందని దేవునికి తెలుసు. ఆమె మోర్మన్ యొక్క గ్రంథము గురించి అడుగుతుందని మరియు మిషనరీల చేత బోధింపబడుటకు సమ్మతిస్తుందని దేవునికి తెలుసు. ఆమె సిద్ధపడియున్నది. అదేవిధంగా నా స్నేహితుడు సిద్ధపడియున్నాడు. మీరు, నేను కూడ సిద్ధపడియుండవచ్చు.

మనకవసరమైన సిద్ధపాటు మన మనస్సు మరియు మన హృదయములో ఉన్నది. ఆ స్త్రీ మోర్మన్ యొక్క గ్రంథము, ప్రభువు యొక్క పునఃస్థాపించబడిన సంఘము, మరియు దేవునికి దశమభాగములను చెల్లించు ఆజ్ఞను గూర్చి మాటలు విన్నది మరియు గుర్తుంచుకొన్నది. ఆమె తన హృదయములో సత్యము యొక్క సాక్ష్యపు ప్రారంభమును అనుభూతి చెందసాగింది.

ప్రరిశుద్ధాత్మ ద్వారా మన మనస్సుకు మన హృదయానికి సత్యమును బయల్పరచెదనని ప్రభువు చెప్పియుండెను (సి మరియు ని 8:2 చూడుము). మీరు కలుసుకోబోయే జనులలో ఎక్కువమంది ఆ సిద్ధపాటు యొక్క ప్రారంభమును కలిగియుంటారు. వారు దేవుని గూర్చి మరియు ఆయన వాక్యమును గూర్చి విని లేక చదివియుంటారు. వారి హృదయాలు తగినంత మృదువైనవైతే, సత్యము యొక్క నిర్ధారణను వారు మందముగా భావించియుంటారు.

ఆ స్త్రీ సిద్ధపడియున్నది. మోర్మన్ యొక్క గ్రంథమును చదివిన కడవరి దిన పరిశుద్ధుడైన నా స్నేహితుడు ఆవిధంగా సిద్ధపడ్డాడు. అది సత్యమనే సాక్ష్యమును అతడు భావించాడు, మరియు తనతో ఒక ప్రతిని తీసుకొనివెళ్ళాలని ఆత్మ నుండి నడిపింపును గుర్తించాడు. అతడు తన మనస్సు లోను, హృదయములోను సిద్ధపడియున్నాడు.

పునఃస్థాపించబడిన సత్యమును గూర్చి మీ సాక్ష్యమును పొందుటకు దేవుడు జనులను సిద్ధపరచుచున్నారు. మీకు మరియు మీరు ప్రేమించేవారికి అత్యంత ప్రశస్తమైనదిగా మారిన దానిని నిర్భయంగా పంచుకొనుటకు మీ విశ్వాసమును, మీ చర్యను ఆయన అపేక్షించును.

ప్రతిరోజు సువార్త సత్యములతో మీ మనస్సును నింపుకొనుట ద్వారా పంచుకొనుటకు సిద్ధపడియుండుము. ఆజ్ఞలను పాటించి, మీ నిబంధనలను గౌరవించినప్పడు ఆత్మ యొక్క సాక్ష్యమును, మీ కోసం మరియు మీరు కలుసుకునే వారికోసం రక్షకుని ప్రేమను అధికముగా అనుభూతిచెందుతారు.

మీ వంతు మీరు చేసిన యెడల, హృదయపూర్వకముగా మీ నుండి వారికి ఇవ్వబడిన--- సత్యమును గూర్చి మీ యొక్క సాక్ష్యము వినుటకు సిద్ధపడియున్న జనులను కలుసుకొను మధురమైన అనుభవాన్ని ఎక్కువగా మీరు కలిగియుంటారు.

ఈ సందేశము నుండి బోధన

కుటుంబముతో ఈ సందేశమును చదువుటకు మరియు చివరి పేరాకు ముందున్న పేరాను చర్చించుటకు ఆలోచించుము, అక్కడ అధ్యక్షులు ఐరింగ్ ఒకరి సాక్ష్యమును బలపరచు విధానములను చర్చించారు. సువార్తను పంచుకొన్నప్పడు సాక్ష్యము చెప్పవలసిన ప్రాముఖ్యతను కుటుంబముతో చర్చించండి. కుటుంబములో పిల్లలు వారి స్నేహితులకు సాక్ష్యమును ఎలా చెప్పాలో నటించి చూపుట సహాయకరంగా ఉన్నట్లు కనుగొంటారు.

సువార్తను ఇతరులతో పంచుకొనుటకు దాని గురించి మీకు తగినంతగా తెలియదని మీరు భావించిన యెడల, లేఖనములనుండి ఈ వాగ్దానములందు ఓదార్పును పొందుము:

“ఈ జనులకు మీ స్వరములను పైకెత్తుడి; మీ హృదయాలలో నేను ఉంచు ఆలోచనలను మాట్లాడుడి, మరియు మీరు మనుష్యుల యెదుట కలవరపరచబడరు;

“ఏలయనగా మీరు చెప్పవలసినది ఆ గడియలో, ఆ క్షణమందు, మీకివ్వబడును”
(సి మరియు ని 100:5--6).

“ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును” (యోహాను 14:26).

ఇవి గొప్ప వాగ్దానములు, కాని వాటిని పొందుటకు, మనము మన వంతు చేయాలి. ఈ సందేశములో అధ్యక్షులు ఐరింగ్: “ప్రతీరోజు సువార్త సత్యములతో మీ మనస్సును నింపుట ద్వారా (సువార్త) పంచుకొనుటకు సిద్ధపడండి,” ఇది ఎలా అన్నది మనకు బోధించారు. సువార్త సత్యములతో మీ మనస్సును నింపుటకు మీరేమి చేయగలరు?

సువార్తను పంచుకొనుటకు ముఖ్యమైన విధానము మన మనస్సులను సువార్త సత్యములతో నింపుట అని అధ్యక్షులు ఐరింగ్ చెప్పుచున్నారు. పంచుకొనుటకు సిద్ధపడుటకు మీరు చేయగల కొన్ని విషయాలేవి?

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. First Presidency Message, September 2012 యొక్క అనువాదము, Telugu. 10369 421

# దర్శించి బోధించు సందేశము, సెప్టెంబరు 2012

## ప్రత్యేక అవసరాలు మరియు ఇవ్వబడిన సేవ

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదవండి, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించండి. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

"ఇతరుల అవసరాలు ఎల్లప్పుడూ ఉన్నాయి," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ అన్నారు, "మరియు మనలో ప్రతిఒక్కరము ఎవరికైనా సహాయపడుటకు ఏదైనా చేయగలము. . . . ఇతరుల సేవలో మనల్ని మనం కోల్పోతే తప్ప, మన స్వంత జీవితాలకు ప్రయోజనము లేదు."1

దర్శించు బోధకులుగా మనము దర్శించే ప్రతీ సహోదరిని తెలుసుకొనగలుగుతాము మరియు ప్రేమించగలుగుతాము. మనము దర్శించు వారికి సేవ చేయడం వారి యెడల మనకున్న ప్రేమ నుండి సహజంగా ప్రవహిస్తుంది (యోహాను 13:34--35 చూడుము).

అవసరమైనప్పడు మనము సేవ చేయగలుగునట్లు మన సహోదరీల ఆత్మీయ మరియు భౌతిక అవసరాలను మనమేలా తెలుసుకొనగలము? దర్శించు బోధకులుగా మనము దర్శించు వారి గురించి ప్రార్థించినప్పడు ప్రేరేపణను పొందుటను మనము హక్కుగా కలిగియున్నాము.

మన సహోదరీలతో క్రమముగా సంప్రదించుట కూడ ముఖ్యమైనది. వ్యక్తిగత దర్శనాలు, ఫోన్లు, ప్రోత్సాహకరమైన నోటు, ఈ-మెయిల్స్, ఆమెతో కూర్చోనుట, ఒక నిజాయితీగల ప్రశంస, సంఘములో ఆమెకు చేరువగుట, వ్యాధి లేక అవసరతగల కాలములో ఆమెకు సహాయపడుట, మరియు ఇతర సేవా చర్యలు అన్నీ ఒకరినొకరు కావలికాయుటకు మరియు బలపరచుకొనుటకు మనకు సహాయపడతాయి.2

సహోదరీల శ్రేయస్సు, ఏవైనా ప్రత్యేక అవసరతలు, మరియు వారికి చేయబడిన సేవను నివేదించాలని దర్శించు బోధకులు అడగబడుచున్నారు. ఈ రకమైన నివేదికలు మన సహోదరీలకు మన సేవ మన శిష్యత్వమును రుజువు చేయుటకు మనకు సహాయపడును.3

లేఖనముల నుండి

యోహాను 10:14--16; 3 నీఫై 17:7, 9; మొరోనై 6:3--4

మన చరిత్ర నుండి

ఒకరినొకరికి సేవ చేయుట దర్శించి బోధించుటలో ప్రధానమైనది. కొనసాగుతున్న సేవ ద్వారా మనము దయను మరియు స్నేహమును తెస్తాము అది నెలసరి సందర్శనాలను మించి కొనసాగును. మనము శ్రద్ధ తీసుకొనుట లెక్కింపబడుతుంది.

"ఒక ఫోను లేక త్రైమాసిక లేక నెలసరి సందర్శనము గురించి చింతించుట ఆపాలని మన సహోదరీలను వేడుకోవాలని నేను కోరుచున్నాను," అని 13వ ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు మేరీ ఎల్లెన్ స్మూట్ అన్నారు. "బదులుగా మృదువైన ఆత్మలను పోషించుటపై దృష్టిసారించాలని" ఆమె మనల్ని అడిగారు.4

అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ (1895--1985) బోధించారు, "రాజ్యములో మనము ఒకరినొకరికి సేవ చేయుట ముఖ్యమైనది." అయినప్పటికిని సమస్త సేవ వీరోచితమైనది కాదని ఆయన గుర్తించారు. " చాలా తరచుగా, మన సేవా చర్యలు సులభమైన ప్రోత్సాహము లేక లౌకిక మైన పనులలో సహాయము . . . చేయుట వంటి వాటిని కలిగియుండును," ఆయన అన్నారు, "కాని స్వల్పమైనవే కాని ఆలోచనాపూర్వకమైన క్రియల నుండి . . . ఎటువంటి మహిమకరమైన పర్యవసానములు ప్రవహించగలవు!" అని ఆయన అన్నారు.5

వివరణలు

1. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్, "ఈ రోజు ఎవరో ఒకరికి నేనేమి చేసాను?" *లియహోనా,* నవంబరు 2009, 85

2. *చేతి పుస్తకము2: సంఘమును నిర్వహించుట (2010), 9.5.1* చూడుము.

3. *చేతి పుస్తకము2, 9.5.4.* చూడుము.

4. *నా రాజ్యములోని కుమార్తెలు,* లో మేరీ ఎల్లెన్ స్మూట్: *ఉపశమన సమాజ చరిత్ర మరియు కార్యము* (2011), 117.

5. *సంఘ అధ్యక్షుల బోధనలు: స్పెన్సర్ డబ్ల్యు. కింబల్* (2006), 82.

అదనపు సమాచారము కొరకు, www.reliefsociety.lds.org. చూడుము.

నేనేమి చేయగలను?

1. నేను కావలికాయుటకు నియమింపబడిన ప్రతీ సహోదరి యొక్క ఆత్మీయ, భౌతిక అవసరతలకు ఎలా స్పందించాలో తెలుసుకొనుటకు నేను వ్యక్తిగత ప్రేరేపణను వెదకుచున్నానా?

2. వారు మరియు వారి కుటుంబాల గురించి నేను శ్రద్ధ తీసుకుంటున్నానని నేను కావలికాయు సహోదరీలు ఎలా తెలుసుకుంటారు?

అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రా నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11.
అనువాద ఆమోదము: 6/11. Visiting Teaching Message, September 2012
యొక్క అనువాదము. Telugu. 10369 421